ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



5

జయశంకర్ భూపాలపల్లి

ములుగు

సోమవారం 25 మార్చి 2024

ఆదివారం ఉష్ణోగ్రతలు | గరిష్ఠం : 37.0°C | కనిష్ఠం : 24.0°C



**రంజాన్ వేళలు**

ఇఫ్తార్ : సోమవారం సా : 6.34 గం..

సహర్ : మంగళవారం ఉ : 4.54 గం..



# ట్రైకార్ రుణాలకు మోక్షమెప్పుడో!

- ఏళ్ల తరబడి గిరిజనుల ఎదురుచూపులు
- సబ్సిడీ మంజూరైనా గ్రౌండింగ్‌కు నోచుకోని వైనం
- కొత్త సర్కారు దృష్టి సారించాలని వేడుకోలు

ఏటూరునాగారం రూరల్, మార్చి 24: గిరిజనుల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన పథకానికి నిర్లక్ష్యం వెం టాడుతోంది. గిరిజన కుటుంబాల్లో ఉపాధికి ఊత మిచ్చే పథకం అమలు తీరు నత్తను తలపిస్తోంది. పేదరికంలో ఉన్న గిరిజనుల ఆర్థిక తోడ్పాటుకు చేయూత నిచ్చే ఎకనామికల్ సపోర్ట్ స్కీం(ఈఎస్ ఎస్) కోసం ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్నారు. 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈఎస్ఎస్ స్కీం అమలుకు పడిగాపులు పడుతున్నారు. సబ్సిడీపై వచ్చే రుణాలు అందక ఏటూ రునాగారం ఐటీడీఏ పరిధిలోని గిరిజనులు అవస్థలు పడుతున్నారు. ఈఎస్ఎస్ రుణాల కోసం ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించి రెండేళ్లు దాటినా పట్టిం చుకోవడం లేదని వాపోతున్నారు. ట్రైకార్ ద్వారా సకాలంలో అందాల్సిన రుణాల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో అడవి బిడ్డలకు ఆర్థిక చేయూత కరువైంది.

**ఎందుకింత జాప్యం..**

గిరిజన సంక్షేమ శాఖ 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరానికి ఈఎస్ఎస్ ద్వారా ఐటీడీఏ పరిధిలోని అర్హులైన గిరిజనులకు సబ్సిడీ రుణాలను మంజూరు చేసింది. హనుమకొండ, వరంగల్, మహబూ బాబాద్, భూపాలపల్లి, ములుగు, జనగామ జిల్లాలకు 2020-21 ఆర్థిక సంవత్సరానికి 1,264 యూనిట్లు, 2021-22 ఆర్థిక సంవత్సరానికి 5,497 యూనిట్లు రాగా, సబ్సిడీపై గిరిజనులకు ఇచ్చేందుకు ట్రైకార్ విడుదల చేసింది. ఇందులో హనుమ కొండ జిల్లాకు 1,118 యూనిట్లు, మహబూబా బాద్ జిల్లాకు 3,296 యూనిట్లు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు 379 యూనిట్లు, ములు గు జిల్లాకు 889 యూనిట్లు, వరంగల్ జిల్లాకు 377 యూనిట్లు, జనగా మ జిల్లాకు 702 యూనిట్లను రెండేళ్ల క్రితం మంజూరు చేసింది. ఆయా జిల్లాల్లోని యూనిట్లకు గిరిజనుల వద్ద నుంచి ఆన్‌లైన్ పద్ధతిలో దరఖాస్తులను స్వీకరించారు. భారీ స్థాయిలో యూనిట్లను కేటాయించగా దానికి అనుకూలంగా గిరిజనులు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు సమర్పించారు. ములుగు జిల్లాలో రెండు ఆర్థిక సంవత్సరాలకు కలిపి 889 యూనిట్లకు 3,391 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 6,761 యూనిట్లు కాగా ఇందులో ఇప్పటి వరకు 3,318 యూనిట్లకు సబ్సిడీ మంజూరైంది. కానీ సబ్సిడీ మంజూరైన యూనిట్లకు కూడా సకాలంలో గ్రౌండింగ్ ప్రక్రియను అధికారులు చేపట్టకపో వడంతో గిరిజనులు రుణాల మంజూరు కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం..**

ఈఎస్ఎస్ స్కీం అమలుపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. సంబంధిత ఐటీడీఏ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో రుణాలందక గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకర్లు, ఎంపీ డీవోలతో సమన్వయం చేసుకొని పథకాన్ని ముం దుకు తీసుకెళ్లాల్సిన ఐటీడీఏ అధికారులు తమకేమి పట్టనట్లు ఉంటున్నారని ఆరోపి స్తున్నారు. జిల్లాలకు కేటాయించిన యూనిట్లను మండలాల వారీగా గిరిజనులు ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్నారు. మండలాల వారీగా ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులను ఎంపీడీవోలు గుర్తించి గ్రామాల్లో కొన్ని యూనిట్లకు మాత్రమే గ్రామ సభలను నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను చేపట్టారు. ఎంపిక ప్రక్రియ చేపట్టినప్పటికి ప్రభుత్వం కొన్ని యూనిట్లకు సబ్సిడీ మంజూరు చేసినప్పటికి అధికారుల నిర్లక్ష్యంతో గ్రౌండింగ్ ప్రక్రియ నత్తను తలపిస్తోంది.

**వివరాల వెల్లడిలో దాపరికం?**

ట్రైకార్ రుణాలకు సంబంధించిన వివరాలు తెలుపడంలో ఐటీడీఏ అధికారులు దాపరికాన్ని ప్రదర్శిస్తున్నారు. మొత్తం 6,761 యూనిట్లకు గాను ఇప్పటి వరకు ఎన్ని యూనిట్లకు సబ్సిడీ మంజూరు చేశారు, సబ్సిడీ మంజూరైన యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ ఎంత వరకు చేశారు, ఎంత మంది లబ్ధిదారులకు పథకం అందిందనే వివరాలను వెల్లడించడం లేదు. వివరాల వెల్లడిలో ఆంతర్యమేంటని పలువురు గిరిజనులు ఆరోపిస్తున్నారు. ఏళ్లు గడుస్తున్నా పథకం అమలు జరగకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కొత్త ప్రభుత్వమైనా స్పందించి పథకాన్ని త్వరితగతిన అమలు చేయాలని కోరుతున్నారు.



# 'అరూరి'కే ఖరారు

- బీజేపీ వరంగల్ లోక్‌సభ అభ్యర్థిగా రమేష్
- ఐదో జాబితాలో ప్రకటించిన అధిష్ఠానం
- ఎట్టకేలకు ఉత్కంఠకు తెర

హనుమకొండ టౌన్, మార్చి 24: బీజేపీ వరంగల్ లోక్‌సభ అభ్యర్థిత్వంపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. వరంగల్ లోక్‌సభ అభ్యర్థిగా ఇటీవలే బీజేపీలో చేరిన వర్ధన్న పేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పేరును అధిష్ఠానం ప్రకటించింది. బీజేపీ వరంగల్ లోక్‌సభ టికెట్ కోసం ఆర డజను మందికి పైగా ఆశావహులు ప్రయత్నాలు చేశారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే కొండే టి శ్రీధర్, పరకాల మునిసిపల్ చైర్మన్ రాజభద్రయ్య, బీజేపీ సీనియర్ నేతలు చింత సాంబమూర్తి, మాజీ మంత్రి గుండె విజయరామారావులతో పాటు మాజీ డీఐజీ టి.కృష్ణప్రసాద్ తదితరులు టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. ఎట్టకేలకు అరూరికే కమలనాథులు మొగ్గుచూశారు. కాగా, వరంగల్ ఎంపీ సీటుకు బీఆర్ఎస్, బీజేపీ లు తమ అభ్యర్థులను ఖరారు చేయగా, కాంగ్రెస్ అభ్యర్థి తేలలేదు.

వరంగల్ లోక్‌సభ సీటుపై బీజేపీ ప్రత్యేక దృష్టి సారించింది. బీజేపీకి మద్దతు ఇస్తున్న ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మం ద కృష్ణమాదిగ, బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్‌తో బీజేపీ పెద్దలు సంప్ర దింపులు జరిపారు. ఈ క్రమంలో బీజేపీలో చేరేందుకు అరూరి రమేష్ సముఖత

మిగతా 8వ పేజీలో..



హైదరాబాద్‌లో కిషన్‌రెడ్డిని కలిసిన అరూరి రమేశ్

**బయోడేటా**

| | |
|---|---|
| పేరు | అరూరి రమేశ్ |
| తండ్రి | గట్టుమల్లు |
| తల్లి | వెంకటమ్మ |
| భార్య | కవితకుమారి |
| విద్యాభ్యాసం | ఎంఏ ఎల్ఎల్‌బీ, సోషియాలజీ |
| పిల్లలు | కుమారుడు విశాల్, కుమార్తె అక్షిత |
| కులం | మాదిగ |
| స్వగ్రామం | జఫర్‌గడ్ మండలం ఉప్పుగల్ గ్రామం |



రంగులు కొంటున్న పట్టణ ప్రజలు

# నేడే హోలీ

- వైభవంగా రంగుల పండుగ
- ముగిసిన కాముడి ఆట

భూపాలపల్లిటౌన్, మార్చి 24 : జిల్లాలో హోలీ వేడుకలను సోమవారం వైభవంగా జరుపుకునేందుకు అన్నివర్గాల ప్రజలు సిద్ధమయ్యారు. పిల్లలు, పెద్దలు నూతన వస్త్రాలు ధరించి ఉత్సాహంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోనున్నారు. ఈ పండుగ ప్రతీ ఏడాది ఫిబ్రవరి మాసాంతం, మార్చి నెలలో గాని వస్తుంది. హిందూ మాసంలోని ఫాల్గుణ పౌర్ణమి రోజున జరుపుకుంటారు. దీనిని రంగుల పండుగ అని కూడా అంటారు.

గత ఎనిమిది రోజులుగా ఆడిన కాముడి (జాజిరి) ఆట ఆదివారం తొమ్మిదవ రోజుతో ముగిసింది. ఈ తొమ్మిది రోజులు మహిళలు, పిల్ల లు, పెద్దలు జాజిరి ఆడుకుని కోలలను కాల్చివేశారు. తమ కష్టాలు తొలగిపోవాలని ఇష్టదైవాన్ని వేడుకున్నారు. హోలీ వేడుకల సంద ర్భంగా రంగులకు గిరాకీ పెరిగింది. పావు కిలో రంగు ధర రూ.60 పలి కింది. భూపాలపల్లి పట్టణంలోని ప్రధాన కూడళ్ల అంబేద్కర్ చౌరస్తా, గణేష్ చౌరస్తా రంగుల అమ్మకం, విక్రయదారులతో రద్దీగా మారింది. చిన్నారులు నీళ్లతో రంగులు చల్లే గన్నులను కొనుగోలు చేశారు.

**విరగబూసిన మోదుగుపూలు**

రంగుల పండుగ అంటేనే... వివిధ పూలు, పండ్లతో రంగులను తయారు చేస్తారు. అంతేకాకుండా హోలీ పండుగ వచ్చిందంటే ప్రతి ఒక్కరికీ మోదుగుపూలు గుర్తుకు వస్తాయి. ప్రతీ ఏడాది మోదుగు చె ట్టు హోలీ నాటికి విరగబూస్తుంది. పట్టణ పరిసర అటవీ ప్రాంతాల్లో ఈ పూలు విరగబూసి కనివిందు చేశాయి. అయితే ప్రతి ఒక్కరూ ప్రకృ తి నుంచి వచ్చిన సాధారణ రంగులను మాత్రమే వాడాలని వైద్యులు సూచిస్తున్నారు. కెమికల్స్‌తో తయారు చేసే రంగులను వాడడం మూలంగా కళ్లు దెబ్బతినే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.

## హోలీ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

- ఎస్పీ కిరణ్ ఖరే



కృష్ణకాలనీ(భూపాలపల్లి), మార్చి 24 : జిల్లా ప్రజలు హోలీ వేడుకలను ప్రశాం తంగా జరుపుకోవాలని ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. ఈ మేరకు ఆదివారం పత్రికా ప్రక టన విడుదల చేశారు. సంప్రదాయాల నడుమ ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించుకోవాలన్నా రు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపవద్ద న్నారు. అలాగే లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు. తల్లిదండ్రులు పిల్లలను ఎప్పటికప్పుడు గమనించాలని ఎస్పీ సూచించారు. అతివేగం, రాష్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్ వంటివి మానుకోవాలని, తెలియని వ్యక్తులపై రంగులు చల్లవద్దని అన్నారు.

## అడవుల్లో ఎరగడి మంటలు

- అటవీశాఖ చర్యలు తీసుకోవాలంటున్న ప్రజలు

కాటారం, మార్చి 24 : మండలంలోని పలు చోట్ల అడవుల్లో మంటలు ఎగసిపడుతున్నాయి. ఆదివారం ప్రతాపగిరి సమీప అటవీ ప్రాంతంలో, నస్తూరుపల్లి అడవిలో ఎరగడి మంటలు వ్యాపించాయి. అడవికి వంట చెరుకుకు వెళ్లిన వారు అనుకోకుండా నిప్పు వేస్తున్నారో, తునికాకు నాణ్యతగా, పెద్దగా రావాలని ఎవరైనా కావాలని మంటలు వేస్తున్నారో తెలియదు గాని అడవుల్లో ఎరగడి మంటలు వ్యాపించి చెట్లు, పొదలు కాలిపోతున్నాయి. ప్రతి వేసవిలోనూ ఎరగడి మంటలతో అడవుల్లోని పలు వృక్షాలు, వన్యప్రాణులకు సైతం నష్టం జరుగుతున్నదని పలువురు ఆరోపిస్తున్నారు. అలాగే ప్రతాపగిరి గుట్టకు కూడా ఎరగడి మంటలు కనిపిస్తున్నాయని ప్రజలు చెబుతున్నారు. ఈ విషయమై కాటారం ఎఫ్ఎస్‌వో అంజయ్యను అడగగా ఎక్కడైనా అడవులు కాలుతున్నా, ఎవరైనా మంటలు వేస్తున్నట్లు తెలిసినా ప్రజలు అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అడవుల్లో ఎరగడి మంటలు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.



ప్రతాపగిరి అటవీ ప్రాంతంలో కాలుతున్న అడవి

# అడవుల్లో రగిలిన మంటలు

- వందలాది ఎకరాల అడవి అగ్నికి ఆహుతి
- కాలిబూడిదవుతున్న అటవీ సంపద
- విలవిల్లాడుతున్న వన్యప్రాణులు
- అటవీ సిబ్బంది ఆర్పేస్తున్నా ఆరని అగ్నికీలలు

తాడ్వాయి, మార్చి 24: ములుగు జిల్లాలోని ఏటూరునా గారం అభయారణ్యంలో కార్చిచ్చు రగులుకుంది. గత ఐదు రోజులుగా అడవిని మంటలు దహించి వేస్తున్నాయి. దీంతో పస్రా, తాడ్వాయి, లింగాల, మేడారం, ఏటూరునాగారం, షాపల్లి, పెద్దవెంకటాపూర్, చిన్నబోయినపల్లి, తదితర గ్రామాల్లో వందలాది ఎకరాల అడవి అగ్నికి ఆహుతవు తోంది. ఒకవైపు అటవీశాఖ సిబ్బంది నిర్విరామంగా మంట లను ఆర్పివేస్తున్నప్పటికీ ఎక్కడో ఒకచోట నిప్పు రాజుకుని విస్తృతంగా మంటలు వ్యాపిస్తున్నాయి. అయితే ప్రతి ఏడాది ప్రస్తుత వేసవి కాలానికి ముందు తునికాకు ప్రూనింగ్ పేరుతో అడవులకు నిప్పు పెట్టేవారు. దీంతో తునికాకు ఏపుగా పెరుగుతుందని కాంట్రాక్టర్లు అటవీశాఖ అధికారుల ఆధ్వర్యంలో అక్కడక్కడా నిప్పు పెట్టేవారు. ఈ చర్యల వల్ల దట్టమైన అడవులు కాలిపోతుండడంతో పర్యా వరణ వేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విలువైన వృక్ష జాతులు, ఔషధ మొక్కలు, విత్తనాలు, మొలకలు కాలి బూడిదగా మారుతున్నాయి. అలాగే అటవీ ప్రాంతానికి సమీపంలో పలు గొత్తికోయ గూడాలు, ఆదివాసీ పల్లెలు ఉండడంతో స్థానికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. అడవుల సంరక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్లాది రూపా యల నిధులు విడుదల చేస్తున్నప్పటికీ అధికారులు ముందుచూపు లేక దుబారా చేస్తున్నారనే విమర్శలు వ్యక్త మవుతున్నాయి. వేసవికి ముందే అటవీశాఖ, వన్యప్రాణి విభాగం అధికారులు సంయుక్తంగా అటవీ జంతువులు, అటవీ సంరక్షణ కోసం కొంత మంది సిబ్బందిని ఏర్పాటు చేసి అడవులు కాలిపోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకో వాల్సి ఉండగా ప్రస్తుతం అడవి కాలి బూడిదవుతుంటే నామమాత్రంగా మంటలు ఆర్పివేస్తూ చేతులు దులుపు కుంటున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి.



మంటల్లో కాలిపోతున్న తాడ్వాయిలోని అడవి

**విలవిల్లాడుతున్న వన్యప్రాణులు**

దట్టమైన అడవి అగ్నికీలలకు ఆహుతవుతుంటే వన్యప్రా ణులు విలవిల్లాడుతూ ప్రాణాలు విడుస్తున్నాయి. పచ్చని అడవి ఆకు రాల్చడంతో ఎక్కడో ఒకచోట నిప్పంటుకుని నాలుగు దిక్కుల నుంచి దట్టమైన మంటలు, పొగ వ్యాపిం చడంతో అటవీ జంతువులు, పక్షులు, పాములు కాలి బూడిదగా మారుతున్నాయి. దుప్పులు, జింకలు, మేఖాలు, నక్కలు, అడవి పందులు, అడవి దున్నలు, అడవి పిల్లులు, వివిధ రకాల పక్షులు, నెమళ్లు, కోళ్లతో పాటు వాటి గుడ్లు నాశనమవుతు న్నాయి. అనేక రకాల పాములు అంతరిం చిపోతున్నాయి. దీంతో అడవితో పాటు జంతువులు, పక్షులు, విలువైన వృక్ష జాతులు కనుమరుగవుతున్నాయనే విమ ర్శలు వెలువడుతున్నాయి. ఇప్పటికైనా అటవీ శాఖ అధికారులు అడవులు అగ్నికి ఆహుతి కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**మంటలు ఆర్పేందుకు చర్యలు తీసుకుంటున్నాం**

- కృష్ణవేణి, డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తాడ్వాయి

ప్రస్తుత వేసవి సీజన్‌లో అడవులు కాలిపోకుండా మంటలను ఆర్పివేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుం టున్నాం. తాడ్వాయి, బోడిగూడెం, మేడారం, చిన్నబోయిన పల్లి, పెద్దవెంకటాపూర్, షాపల్లి, కొండాయి తదితర ప్రాంతాల అడవుల్లో తమ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ మంటలను సాధ్యమైనంత వరకు అదుపు చేస్తున్నారు. అయినప్పటికీ మంటలు దావానలంలా వ్యాపిస్తున్నాయి. ఫైర్ ప్రొటెక్షన్ సిబ్బంది, ఫారెస్టు అధి కారుల సమన్వయంతో మంటలు వ్యాపించకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నాం.

# అరచేతిలో వైకుంఠం చూపిన కాంగ్రెస్

- రేవంత్‌రెడ్డి పాలనలో రైతులకు మొండిచేయి
- గోదావరిలో నీళ్లున్నా వదలకుండా నిర్లక్ష్యం
- ఆరు గ్యారెంటీల్లో ఒక్కటీ అమలు చేయలేదు
- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు

దేవరుప్పుల, మార్చి 24: ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపి అధికారంలోకి వచ్చిందని, వంద రోజుల పా లనలో ఆరు గ్యారెంటీలు అంటూ నేడు మొండిచేయి చూపిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. ఆదివారం ఆయన జనగామ జిల్లా దేవరుప్పుల మండలం చింతబావితండాలో మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, స్టేషన్‌ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శ న్‌రెడ్డితో కలిసి పర్యటించారు. రైతుల కష్టాలను అడిగి తెలుసుకున్నారు. కాలువల్లో నీళ్లు రాక బోర్లకు నీరు అందడం లేదని, పంటలు ఎండిపోతు న్నాయని రైతులు హరీశ్‌రావుతో ఆవేదన వ్యక్తం చేశారు. ఎండిపోయిన పంటలను చూపించి కన్నీటి పర్యంతమయ్యారు. మూడు నెలల్లో శివశం కర్ అనే రైతు 6 బోర్లు, సత్తమ్మ 4 బోర్లు, నర్సింహ 3 బోర్లు, జంకు 9 బోర్లు, లక్ష్మి 6 బోర్లు, విజయ 4 బోర్లు వేసినా నీళ్లు పడలేదని వివరించి తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాలకుర్తి ఎమ్మెల్యేగా ఎర్రబెల్లి దయాకర్‌రావు ఉన్న రోజుల్లో గ్రామాల్లోని చెరువులు, కుంటల్లో కాళేశ్వరం ద్వారా గోదావరి జలాలు నింపడం వల్ల తమ పంటపొలాలు పారేవని వివరించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక చుక్క నీరు కూడా వదలక పోవటంతో పంటలు ఎండిపోయి, పెట్టుబడులు మీదపడి అప్పులపాలు అయ్యామని తండాకు చెందిన రైతులు శివశంకర్, అంగోతు సత్తెమ్మ హరీశ్‌రావుతో మొరపెట్టుకున్నారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. గోదావరి నదిలో నీళ్లున్నా రైతు లకు అందించడంలో నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఆరు గ్యారెంటీల్లో రైతుల కోసం చెప్పిన ఏ ఒక్క హామీ కూడా కాంగ్రెస్ నాయకులు అమలు పర్చలే దన్నారు. గత డిసెంబరు 9న రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి మోసం చేశారన్నారు. రైతుబంధు రూ.15వేలు ఇస్తామని నమ్మబలి కి కనీసం పాత రూ.10వేలు కూడా ఇవ్వడం లేదన్నారు. కౌలు రైతులకు కూడా రైతుబంధు ఇస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కాలువల్లో పుష్కలంగా నీళ్లు పారాయని, రైతులు రెండు పంటలు పండించుకుని సంతోషంగా ఉండేవారని గుర్తు చేశారు. కాంగ్రెస్ వచ్చాక నీళ్లలేవు, కరెంటు లేదని, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నా యని అన్నారు. ఇప్పటికి 100 రోజుల్లో రాష్ట్రంలో 180 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి ఎకరాకు రూ.25వేలు నష్ట పరిహారం ఇవ్వాలని, వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చి కొనా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పల్లా సుంద ర్‌రాంరెడ్డి, తీగల దయాకర్, బస్వ మల్లేశం, చింత రవి, కొల్లూరు సోమయ్య, హన్మంతు, మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



చింతబాయితండాలో రైతులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీశ్‌రావు






# ఎస్సార్ వర్సిటీ అసోసియేట్ డీన్ సుమన్‌కు పురస్కారం

వరంగల్ ఎడ్యుకేషన్, మార్చి 24: ఎస్సార్ వర్సిటీ అసోసియేట్ డీన్ డాక్టర్ ఎన్.సుమన్‌కు హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ 2023-24 విద్యాసంత్సరానికి గాను అకడమీషియన్ ఎక్సలెన్సీ పురస్కారాన్ని ప్రదానం చేసింది. శనివారం హైదరాబాద్‌లో జరిగిన అసోసియేషన్ 51వ వార్షిక అవార్డుల కార్యక్రమంలో డాక్టర్ సుమన్‌కు ఈ పురస్కారాన్ని అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, విశిష్ట అతిథులు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్‌చాన్స్‌లర్ జేబీ రావు, డీఆర్‌డీవో జనరల్ మేనేజర్ రాజాబాబు హాజరయ్యారు. కాగా, అసోసి యేషన్ ప్రతినిధుల చేతుల మీదుగా డాక్టర్ సుమన్ పురస్కార ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. తెలంగాణ ప్రాంతంలోనే ప్రముఖ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ అవార్డును అందుకున్న డాక్టర్ సుమన్‌ను ఎస్సార్ వర్సిటీ వీసీ దీపక్, రిజిస్ట్రార్ అర్చనరెడ్డి, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలిపారు.


పురస్కార ప్రశంసా పత్రాన్ని స్వీకరిస్తున్న డాక్టర్ సుమన్

# 25 కోడెలను అదుపులోకి తీసుకున్న పోలీసులు

వరంగల్ క్రైం, మార్చి 24: అనుమానాస్పదంగా డీసీఎంలో తరలిస్తున్న 25 కోడెలను కాకతీయ యూనివర్సిటీ పోలీసులు అదుపులోకి తీసుకుని నలుగురిపై కేసు నమోదు చేశారు. ఆదివారం సాయంత్రం కోదాడ నుంచి పెద్దపల్లికి డీసీఎంలో 25 కోడెలను నలుగురు వ్యక్తులు తరలిస్తుండగా ఓఆర్ఆర్‌పై పోలీసులు పట్టుకున్నారు. ఏడు మాత్రమే డీసీఎంలో తరలించాల్సి ఉండగా, 25 కోడెలను తరలిస్తుండటంతో అనుమానం వచ్చి పట్టుకున్నారు.

తరలిస్తున్న నలుగురు వ్యక్తులనుంచి సరైన సమాధానం రాకపోవడంతో కోడెలను ముప్పారంలోని బృందావన్ గోశాలకు తరలించారు. నలుగురి వ్యక్తులపై కేసు నమోదు చేశారు. ఈ విషయాన్ని కేయూ ఎస్ఐ దేవేందర్ ధ్రువీకరించారు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.


హోలీ శుభాకాంక్షలతో
ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

హోలీ శుభాకాంక్షలతో
SUPER HIT నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

హోలీ శుభాకాంక్షలతో
ఏప్రిల్ 6న బ్రహ్మాండమైన విడుదల



SBK FILMS - 9849761038/9652052424

హోలీ శుభాకాంక్షలతో
ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



ONE MEDIA 7799090708

హోలీ శుభాకాంక్షలతో నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,6.00,9.00

హోలీ శుభాకాంక్షలతో విజయవంతమైన 3వ వారం



కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15
GLOBAL CINEMAS LLP

విజయవంతమైన 2వ వారం
వెండి తెరపై ఘన చరిత్ర సృష్టిస్తున్న గత చరిత్ర
బాక్సాఫీస్ దగ్గర విజయపథంగా దూసుకుపోతున్న



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

BHUVANESHWARI PICTURES

హోలీ శుభాకాంక్షలతో విజయవంతమైన 3వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

హోలీ శుభాకాంక్షలతో ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ ఆర్టీ 70ఎంఎం ఎ/సి - సంఫీనగర్
SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

HEART - WARMING ENTERTAINER హోలీ శుభాకాంక్షలతో నేడే చూడండి



DISTRIBUTION BY PVR INOX PICTURES

హోలీ శుభాకాంక్షలతో నేడే చూడండి



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్ 11.15am

ప్రేక్షకులు మెచ్చిన చిత్రం నేడే చూడండి
హోలీ శుభాకాంక్షలతో



సంధ్య 35ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 2.00pm
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్ 11.15am
NTR CINEMAS 9030161717

# యాసంగి ధాన్యం సేకరణకు ఏర్పాట్లు

- ఏప్రిల్ మూడోవారం నుంచి కొనుగోళ్లు
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 1078 కొనుగోలు కేంద్రాలు
- ధాన్యం దిగుబడి 14.13 లక్షల మెట్రిక్ టన్నులు
- అందుబాటులో చాలినన్ని గన్నీ బ్యాగులు
- కమీషన్ చెల్లింపులో జాప్యం.. 22 కోట్ల బకాయిలు

హనుమకొండ, మార్చి 24 (ఆంధ్రజ్యోతి)ఉమ్మడి వరంగల్ జిల్లాలో యాసంగి (రబీ) సీజన్ ధాన్యం కొనుగోళ్లకు పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఏప్రిల్ మూడో వారం నుంచి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయి. ఈ సీజన్ 9.16 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందు కోసం 1078 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు.ఉమ్మడి జిల్లాలో ఈ సారి యాసంగిలో 9,18,337.59 ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. 14,13,454 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి కావచ్చునని పౌరసరఫరాల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ఏర్పాట్లకు అధికారులు పూనుకుంటున్నారు.

### మొదలుకానున్న కోతలు

ఉమ్మడి జిల్లాలో మరో 15 రోజుల్లో యాసంగి వరి కోతలు ప్రారంభం కానున్నాయి. గతేడాది సెప్టెంబరులో పంటలు వేసిన రైతులు వరికోతలకు సిద్ధమవుతున్నారు. డిసెంబరు, జనవరి నెలల్లో నాట్లు వేసిన రైతులకు మరో నెల రోజులు సమయం పట్టే అవకాశం ఉంది. జిల్లాలో వరి కోతలు ప్రారంభమైతే పెద్ద ఎత్తున మార్కెట్‌కు ధాన్యం వచ్చే అవకాశం ఉంటుంది. ఏటా రైతులు పౌరసరఫరాల సంస్థ ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయం చేస్తారు. ఇప్పటి నుంచే ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై కసరత్తు చేస్తేనే వరి కోతలు వచ్చే సరికి అవి అందుబా టులోకి వస్తాయి. లేకుంటే రైతులు గతేడాదిలా రైతులు తీవ్ర ఇబ్బందులు పడే అవకా శం ఉంది. కాగా ఈ యాసంగిలో రైతులు పెద్ద ఎత్తున వరిని సాగు చేయగా సాగునీటి సరఫరా, భూగర్భ జలాలు అడుగ ంటిపోవడంతో పంటను కాపాడుకునేందుకు నానా అవస్థలు పడుతున్నారు. పలు చోట్ల నీటి తడులు లేక పొలాలు నెర్రెలుబారాయి. కొందరు మధ్యలోనే పంటను వదిలేస్తున్నారు. దీనికితోడు వడగల్లు, అకాల వర్షాల బెడద కూడా పొంచి ఉంది. ఈ నేపథ్యం లో త్వరగా కోతలు ప్రారంభించి వెంటనే ధాన్యాన్ని విక్రయించాలని రైతులు భావిస్తున్నారు. ప్రభుత్వం గ్రేడ్ ఏ ధాన్యం క్వింటాకు రూ. 2203, కామన్ ధాన్యానికి క్వింటా రూ. 2183 మద్దతు ధరను ప్రకటించింది.

### ఇతరులు కనిపించొద్దు..

రైస్ మిల్లర్లు, రేషన్ డీలర్లు, ఇతరత్రా ప్రైవేటు వ్యక్తులెవరూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కనిపించకుండా తగిన జాగ్రతలు తీసుకోవల సిందిగా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, ధాన్యం సేకరణ సిబ్బందికి అప్పుడే



ధాన్యం సేకరణ కేంద్రం

ఆదేశాలు జారీ చేశారు. అప్పులు వడ్డీ భారం దృష్ట్యా సకాలంలో సీఎంఆర్ డెలివరీ, బకాయిల రికవరీ జరిగేలా చర్యలు తీసుకునేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

### గన్నీ బ్యాగులు..

ధాన్యం సేకరణలో గన్నీ బ్యాగుల పాత్ర కీలకం. చాలినన్ని గన్నీ బ్యాగులు లేకుంటే దాని ప్రభావం సేకరణపై పడుతుంది. ఈ దృష్ట్యా సేకరణ ప్రారంభానికి ముందే అన్ని జిల్లాల్లో గన్నీ బ్యాగులు చాలినంత మేరకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. అన్ని జిల్లాలో అప్పటికే అవసరమైనన్ని గన్నీ బ్యాగులను అందుబాటులో ఉంచారు. ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభం కాగానే వీటిని ఆయా కేంద్రాల ఇండెంట్‌ను బట్టి సరఫరా చేస్తారు. గత యాసంగి సీజన్ కన్నా ఈ సారి ధాన్యం దిగుబడులు పెద్దగా పెరిగే అవకాశాలు లేనందు వల్ల ప్రస్తుతం ఉన్న బ్యాగులు సరిపోతా యని అధికారులు చెబుతున్నారు.

### కమిషన్ బకాయిలు

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పౌరసరాలశాఖ కమిషన్‌ను వెంట వెంటనే చెల్లించకపోవడంతో బకాయిలు రూ. కోట్లలో పేరుకు పోతున్నాయి. ప్రస్తుతం మూడు సీజన్ల బకాయిలు కేంద్రాలకు రావలసి ఉన్నది. సుమారు ఒక్కో జిల్లాకు రూ. 3 నుంచి రూ. 4 కోట్ల వరకు బకాయిలు ఉన్నాయి. ఉ మ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు రూ. 20 కోట్ల మేరకు బకాయిలు ఉన్నట్టు అంచనా. దీంతో ఐకేపీ, పీఏసీఎస్ అధ్వర్యంలోని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు బకాయిల కోసం రాష్ట్ర ప్రభుత్వంపై గత కొద్ది రోజులుగా ఒత్తిడి తెస్తున్నాయి. తమకు కమిషన్ బకాయలు చెల్లిస్తే తప్పా ఈ సారి కేంద్రాలను తెరవమని హెచ్చరించాయి. దీనితో ధాన్యం కొనుగోళ్ళు ప్రారంభం కావడానికి ముందు మార్చి చివరి వారంలో బకాయిలను చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్టు సమాచారం.

### సౌకర్యాలు..

కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక సదుపాయాలను పౌరసరఫరాల శాఖ అధికారులు కల్పిస్తున్నారు. రైతులు అమ్మకానికి కేంద్రాలకు తీసుకువచ్చిన ధాన్యం అకాల వర్షాల వల్ల తడవకుండా ఉండేందుకు అవసరమైన టార్పాలిన్లను సిద్ధం చేస్తున్నారు. ధాన్యం తూకం త్వరిత గతిన జరిగేందుకు వీలుగా చాలినన్ని తూకం యంత్రాలను, ధాన్యం తేమను కొలిచే పరికరాలను కూడా చాలినన్ని సమకూరుస్తున్నారు. వీటితో పాటు కొనుగోలు చేసిన ధాన్యా న్ని మిల్లులకు చేరవేసేందుకు అవసరమైన లారీలను కూడా అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అయితే లోక్‌సభ ఎన్నికలతో ప్రస్తుతం కోడ్ అమలులో ఉన్న దృష్ట్యా ఈసారి కొత్తగా టెండర్లు పిలిచే అవకాశం లేనందు వల్ల గత లారీ ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్లనే ఈ సీజన్‌లో కొనసాగించనున్నట్టు తెలుస్తోంది.

#### జిల్లాల వారీగా..

- వరంగల్ జిల్లాలో రబీలో ధాన్యం కొనుగోలుకు 208 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. జిల్లాలో ఈ సారి 1,10,70540 ఎకరాల విస్తీర్ణంలో వరి సాగయింది. ధాన్యం దిగుబడి 2,55,429.18 మె.ట ఉండవచ్చునని అంచనా వేశారు. 1.50 లక్షల మెట్రిక్ టన్నులు మేరకు కొనుగోలు చేయాలన్నది లక్ష్యంగా నిర్ణయించారు.
- హనుమకొండ జిల్లాలో 150 కేంద్రాల ద్వారా 1,61 లక్షల మె.ట ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించారు. జిల్లాలో 1,18,061.06 ఎకరాల్లో వరిసాగు చేశారు. ఈ మేరకు 3,16,231.57 మె.ట. ధాన్యం దిగుబడి రావచ్చునని అంచనా.
- జనగామ జిల్లాలో ఈ సారి రబీ సీజన్‌లో ధాన్యం సేకరణకు 195 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. వీటి ద్వారా 2.30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాలన్నది లక్ష్యం. జిల్లాలో ఈ సీజన్‌లో 4,33,289.87 ఎకరాల్లో వరి సాగు చేశారు. ఈ మేరకు 4,03,468.30 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి కావచ్చునని వ్యవసాయాధికారులు అంచనా వేస్తున్నారు.
- మహబూబాబాద్ జిల్లాలో ధాన్యం సేకరణకు ఈ సారి 192 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. వీటి ద్వారా 1.70 లక్షల మె.ట ధాన్యం సేకరించాలన్నది లక్ష్యం. జిల్లాలో ఈ సారి రబీ సీజన్‌లో 128516.57 ఎకరాల్లో వరి సాగు చేశారు. 2,52,766.60 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి కావచ్చునని అంచనా వేస్తున్నారు.
- ములుగు జిల్లాలో 144 కొనుగోలు కేంద్రాల ద్వారా 85 వేల మె.ట ధాన్యం సేకరించనున్నారు. జిల్లాలో ఈ సీజన్‌లో 46979.40 ఎకరాల్లో వరి సాగు చేశారు. 10477547 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి కావచ్చునని అంచనా.
- జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 189 కొనుగోలు కేంద్రాల ద్వారా 1.20 లక్షల మెట ధాన్యం సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించారు. జిల్లాలో ఈ సారి 80,785.29 ఎకరాల్లో వరి సాగుకాగా దిగుబడి 209976 మెట కావచ్చునని భావిస్తున్నారు.

## మహిళపై యువకుడి దాడి

హనుమకొండ టౌన్, మార్చి24: తెల్లవారుజామున ఓ యువకుడు ఇంట్లోకి చొరబడి నీ కూతురెక్కడంటూ నానా హంగామా చేశాడు. అడ్డుకోబోయిన తల్లిపై కర్రతో దాడిచేసిన సంఘటన హనుమకొండ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కుమార్‌పల్లిలో చోటుచేసుకుంది. కాజీపేటకు చెందిన మల్యాల రమేశ్ అనే యువకుడు.. ఈ నెల 19న ఉదయం 6 గంటల ప్రాంతంలో కుమార్‌పల్లిలోని ఓ మహిళ ఇంట్లోకి చొరబడి నీ కూతురెక్కడంటూ ఇళ్లంతా గాలించాడు. ఈలోగా మహిళ పోలీసులకు ఫోన్‌చేయడానికి ప్రయత్నిస్తుండగా కర్రతో మహిళ ముఖంపై బలంగా కొట్టగా ముఖంపై గాయాలయ్యాయి. ఆ తర్వాత యువకుడు అక్కడి నుంచి పరారయ్యాడు. బాధిత మహిళ కె.మాధవి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## డబ్బులు ఇవ్వడం లేదంటూ సొంతింటికే నిప్పు

### ఇంట్లో సామగ్రి దహనం



నాగారంలో ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్సై తదితరులు

నెక్కొండ, మార్చి 24: చేసిన అప్పులు తీర్చడానికి తల్లిదండ్రులు డబ్బులు ఇవ్వలేదని కోపంతో కుమారుడు ఏకంగా ఇంటికే నిప్పుపెట్టిన ఘటన వరంగల్ జిల్లా నెక్కొండ మండలం నాగారం గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్థుల కథనం ప్రకారం... వ్యవసాయ కూలీలు కుమ్మరి వెంకన్న-ఐలమ్మ దంపతుల కుమారుడు మధు పదేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. ఐదేళ్ల క్రితం మధు భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి హైదరాబాద్‌లో ఉంటూ పెట్రోల్ బంక్‌లో పని చేసేవాడు. వ్యక్తిగత అవసరాలకు మధు రూ.1.50లక్షల వరకు అప్పుచేశాడు. అప్పు తీర్చడానికి డబ్బులు ఇవ్వాలని తల్లిదండ్రులను నెల రోజులుగా ఒత్తిడి తెస్తున్నాడు. ఈక్రమంలో రెండు రోజుల క్రితం కుటుంబంతో మహబూబాబాద్ జిల్లా కంబాలపల్లిలో బంధువుల ఇంట్లో ఫంక్షన్‌కు వచ్చాడు. అక్కడి మధు తల్లిదండ్రులు కూడా వచ్చారు. అక్కడ కూడా డబ్బుల విషయంలో తల్లిదండ్రులతో గొడవ పడ్డాడు. అదే రోజు రాత్రి మధు ఒంటరిగా నాగారంలోని ఇంటికి చేరుకున్నాడు. ఆదివారం ఉదయం ఇంటి సమీపంలో ఉన్న ఓ ద్విచక్ర వాహనం నుంచి పెట్రోల్ తీసి ఇల్లంత చల్లి నిప్పుపెట్టాడు. మంటలు వ్యాపించడంతో స్థానికులు వచ్చి మంటల్ని ఆర్పారు. అప్పటికే ఇంట్లో ఉన్న బట్టలు, వంట సామగ్రి, తలుపులు, కిటికీలు దగ్ధమయ్యాయి. ఈ ఘటనలో కారణంగా రూ.50వేల వరకు ఆస్తినష్టం వాటింది. విషయం తెలుసుకున్న ఎస్సై మహేందర్ సంఘటన స్థలానికి చేరుకొని మధును అదుపులోకి తీసుకున్నారు. ఈ విషయంపై మధు తల్లిదండ్రులు, బంధువుల నుంచి ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

# సుధాకర్‌రావు సేవలు మరువలేనివి

**సంతాప సభలో పాల్గొన్న మాజీ మంత్రులు, ప్రభుత్వవిప్, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు**

పెద్దవంగర, మార్చి 24 : పాలకుర్తి మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ వైద్య ఆరోగ్యశ్రీ ట్రస్టు మాజీ చైర్మన్ డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్ రావు (74) నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజలకు అందించిన సేవలు మరవలేనివని మాజీమంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రామచంద్రునాయక్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, మామిడాల యశస్విని, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఆదివారం వడ్డెకొత్తపల్లిలో సుధాకర్‌రావు నివాసంలో ఏర్పాటు సంతాప సభలో పాల్గొని, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సబ్బండ వర్గాల అభ్యున్నతికి, నియోజకవర్గ అభివృద్ధితో పాటు రైతుల కష్టాలు తీర్చడానికి శ్రీరాంసాగర్ కాలువద్వారా చెరువులు నింపడానికి కృషి చేశారని గుర్తు చేశారు. నిత్యం కార్యకర్తల కష్టసుఖాల్లో తోడుండేవారని, విద్యార్థి దశలోనే తెలంగాణ ఉద్యమంలో పనిచేసి సామాన్య, పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ఎన్నో సేవ కార్యక్రమాలు, వైద్య సేవలందించారని తెలిపారు. వారి కుటుంబ సభ్యులతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో సుధాకర్‌రావు విగ్రహ ప్రతిష్ఠాపనకు కృషి చేస్తామని తెలిపారు. సంతాప సభలో మాట్లాడుతూ ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ కన్నీంటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, మాజీ జీసీసీ గాంధీ నాయక్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, ఎంపీపీ ఆంజయ్య, జడ్పీటీసీలు మంగళపల్లి శ్రీనివాస్, శ్రీనివాస్, నాయకులు నవీన్, ఐలయ్య, సుధీర్, సీతారాములు, జాటోతు నెహ్రూనాయక్, హరిప్రసాద్, ముత్తినేని శ్రీనివాస్, కుమార్, కుటుంబ సభ్యులు, పలు ప్రముఖ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సుధాకర్‌రావు చిత్రపటం వద్ద పూలమాల వేసి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రులు

# ఇంటర్ స్పాట్ వాల్యూయేషన్‌లో నిబంధనలకు తూట్లు

**తెలంగాణ ప్రైవేటు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాస్‌గౌడ్**

వరంగల్ ఎడ్యుకేషన్, మార్చి 24: రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇంటర్ జవాబు పత్రాల మూల్యాంకనం క్యాంపుల్లో అధికారులు నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని తెలంగాణ ప్రైవేటు లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. ఆదివారం హనుమకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన మూల్యాంకన కేంద్రంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో కొంత సేపు నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీనియారిటిని అతిక్రమించి అధికారులు డ్యూటీలు ఇస్తున్నారని, 10 నుంచి 20 యేళ్ల అనుభం ఉన్న ప్రైవేటు లెక్చరర్లకు క్యాంపుల్లో ఏఈలుగానే విధులు నిర్వర్తిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఈలుగా అవకాశం ఇవ్వకుండా అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. పైస్థాయి విధుల్లో పనిచేస్తున్న కొంతమంది అధ్యాపకులకు ఎన్నిలకు డ్యూటీలు పడినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ఒకేసారి డబుల్ డ్యూటీలు చేస్తున్నారని ఆరోపించారు. వరంగల్‌లోనే ఆర్జేడీ కార్యాలయాన్ని కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమం అనంతరం క్యాంపు అధికారి ఎ.గోపాల్‌ను కలిసి తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.




క్యాంపు అధికారి గోపాల్‌కు వినతి పత్రం అందజేస్తున్న ప్రైవేటు లెక్చరర్స్ అసోసియేషన్ నాయకులు పులి శ్రీనివాస్ గౌడ్

# కాంట్రాక్టర్ గుప్పిట్లోనే సింథటిక్ ట్రాక్

- డీఎస్ఏకు అందుబాటులోకి రాని జేఎన్ఎస్ ట్రాక్
- నిర్మాణమై రెండున్నరేళ్లయినా అప్పగింతలో జాప్యం
- కంప్లీషన్ లెటర్ ఇచ్చి ఆర్నెళ్లు
- అయినా పట్టించుకోని పీఆర్ శాఖ

వరంగల్ స్పోర్ట్స్, మార్చి24: హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం (జేఎన్ఎస్)లో నిర్మించిన అథ్లెటిక్స్ సింథటిక్‌ట్రాక్ పనులు పూర్తయి రెండున్నరేళ్లు గడుస్తున్నా ఇంకా కాంట్రాక్టర్ గుప్పిట్లోనే ఉంది. నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ నేటి వరకు జిల్లా క్రీడాప్రాధికార సంస్థ(డీఎస్ఏ)కు అప్పగించక పోవటంతో క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారు.



డీఎస్ఏకు అప్పగించని హనుమకొండ జేఎన్ఎస్ లోని అథ్లెటిక్ సింథటిక్‌ట్రాక్

### ప్రతిష్ఠాత్మకంగా..

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఖేలో ఇండియా పథకం ద్వారా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు కలిగి, అత్యాధునిక హంగులతో సింథటిక్‌ట్రాక్‌ను మంజూరు చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వర్ధమాన అథ్లెట్లకు జాతీయ, అంతర్జాతీయస్థాయి శిక్షణతో పాటు మెరికల్లాంటి క్రీడాకారులకు వేదికగా నిలిచేందుకు సుమారు రూ.7కోట్ల నిధులతో 400 మీటర్ల, 8లైన్లతో కూడిన అథ్లెటిక్ సింథటిక్ ట్రాక్‌ను కేటాయించింది. కేంద్ర ప్రభుత్వం నాలుగేళ్ల కిందట ట్రాక్ నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించడంతో ఆ బాధ్యతలను పంచాయతీరాజ్ శాఖ (పీఆర్) చీఫ్ ఇంజనీరింగ్ విభాగానికి కేటాయించారు. తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ (సాట్) వీసీ, ఎం.డి. పీఆర్ చీఫ్ ఇంజనీరింగ్‌తో ఒప్పందం కుదుర్చుకొని పీఆర్ శాఖ 2019 ఆగస్టు నెలలో ట్రాక్ నిర్మాణ పనుల కోసం టెండర్లను ఆహ్వానించింది. ఢిల్లీకి చెందిన శివనరేష్ అనే సంస్థ పనులు దక్కించుకుంది. సింథటిక్‌ట్రాక్‌తో పాటు క్రీడాకారులు దుస్తులు మార్చుకునేందుకు వీలుగా భవనం నిర్మించాలనే ఒప్పందంతో 2020 మార్చి నెలలో పనులు ప్రారంభించింది. అయితే ట్రాక్ నిర్మాణ పనులు చేపట్టిన సంస్థ.. కాంట్రాక్టర్ 2021 సెప్టెంబరు నెలలో ట్రాక్ పనులు పూర్తి చేశామని చెప్పినప్పటికీ సింథటిక్‌ట్రాక్ అధికారికంగా ప్రారంభానికి నోచుకోలేదు. కేంద్ర ప్రభుత్వ క్రీడా శాఖ ప్రత్యేక అనుమతితో ఇదే యేడు సెప్టెంబరు నెల 15నుంచి 19వరకు జాతీయస్థాయి ఓపెన్ టూ ఆల్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు నూతనంగా నిర్మించిన అథ్లెటిక్ సింథటిక్‌ట్రాక్‌పై లాంఛనంగా కొనసాగాయి. జాతీయస్థాయి అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలు కాంట్రాక్టర్ నేతృత్వంలో జరగడం, ట్రాక్ పనులు మొదలు పెట్టిన 9నెలలు వ్యవధిలో పనులు పూర్తి చేసి ట్రాక్ అప్పగించకపోవడంతో డీఎస్ఏ అధికారులు ట్రాక్‌ను అప్పగించడానికి కంప్లీషన్ రిపోర్టు ఇవ్వాలని పీఆర్ శాఖకు లేఖ రాశారు. సింథటిక్‌ట్రాక్, భవన నిర్మాణ పనులను పీఆర్ చీఫ్ ఇంజనీరింగ్ విభాగం క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీ చేసి కంప్లీషన్ సర్టిఫికెట్ ఇవ్వాల్సి ఉండగా, ఆ శాఖ అధికారులు నిర్లక్ష్యం కారణంగా రెండేళ్ల అనంతరం సర్టిఫికెట్‌ను డీఎస్ఏకు పంపించారు. దీంతో డీఎస్ఏ అధికారులు పీఆర్ శాఖ ఇచ్చిన లేఖను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (సాట్) టెక్నికల్ విభాగానికి పంపించడంతో సంబంధిత అధికారులు సింథటిక్‌ట్రాక్‌ను సందర్శించారు. అయితే ఇందులో కొన్ని లోపాలున్నాయని తేల్చారు. సింథటిక్‌ట్రాక్‌లో ఉన్న లోపాలను కాంట్రాక్టర్ ద్వారా సరిచేసి ట్రాక్‌ను అప్పగించే విధంగా చర్యలు చేపట్టాలని పీఆర్‌శాఖకు ఆరు నెలల కిందట డీఎస్ఏ అధికారులు లేఖ పంపినప్పటికీ ఇప్పటివరకు పీఆర్‌శాఖ అధికారులు కానీ, సదురు నిర్మాణ సంస్థ కాంట్రాక్టర్ స్పందించకపోవడం దురదృష్టకరమని క్రీడాభిమానులు వాపోతున్నారు.

అంతే కాకుండా ఇటీవల డీఎస్ఏ ఆధ్వర్యంలో హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఎల్ఈడీ స్క్రీన్‌లు ద్వారా కేంద్ర క్రీడా శాఖ సహాయ మంత్రి నిసిత్ ప్రమాణిక్ వర్చువల్ పద్ధతిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా(సాయ్), స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (సాట్) అధికారులు సమక్షంలో ప్రారంభించారు. సాక్ష్యాత్తు కేంద్ర క్రీడా శాఖ సహాయ మంత్రి నిసిత్ ప్రమాణిక్ సాయ్, సాట్ స్పోర్ట్స్ అధికారుల సమక్షంలో ట్రాక్‌ను ప్రారంభించినప్పటికీ కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణిని వీడకుండా ట్రాక్‌ను అప్పగించకుండా ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. ట్రాక్ నిర్మాణ పనులకు రూ.7కోట్లకు గాను రూ.3.50కోట్ల చెల్లింపులు మాత్రమే జరిగాయని, మిగతా డబ్బులు రావాలని కాంట్రాక్టర్ చెబుతున్నప్పటికీ.. దీనికి ట్రాక్ అప్పగించడానికి సంబంధం లేదని పలువురు అంటున్నారు. ట్రాక్ అప్పగించడానికి అభ్యంతరాలు ఉండకూడదనే పీఆర్‌శాఖ అధికారులు కంప్లీషన్ లేఖను డీఎస్ఏ అధికారులకు ఇచ్చారంటున్నారు. అయితే ట్రాక్ నిర్మాణం పూర్తయి రెండున్నరేళ్ల ఏళ్లు గడిచిన్నా ట్రాక్‌ను ఎందుకు అప్పగించడం లేదని పీఆర్‌శాఖ.. సాట్ అధికారులను వివరణ కోరారు. అయితే ట్రాక్ మధ్యలో చిన్న లోపాలున్నాయని, వాటిని సరిచేయించడంలో జాప్యం జరుగుతోందని, త్వరలోనే డీఎస్ఏకు ట్రాక్‌ను అప్పగించేలా చూస్తామని చెప్పడం కొసమెరుపు.

#### ఆర్నెళ్ల కిందటే కంప్లీషన్ రిపోర్టు ఇచ్చారు..

**- అశోక్‌కుమార్, జిల్లా యువజన, క్రీడల అధికారి హనుమకొండ**

సింథటిక్‌ట్రాక్, భవన నిర్మాణ పనులను పంచాయతీరాజ్ శాఖ (పీఆర్) చీఫ్ ఇంజనీరింగ్ విభాగం నుంచి క్వాలిటీ కంట్రోల్ అధికారులు ట్రాక్‌ను తనిఖీ ఆర్నెళ్ల కిందటే డీఎస్ఏకు కంప్లీషన్ రిపోర్టు ఇచ్చారు. ఈ మేరకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (సాట్) అధికారులకు కంప్లీషన్ లెటర్‌ను పంపించారు. ట్రాక్‌ను సందర్శించి లోపాలున్నాయని గుర్తించారు. కాంట్రాక్టర్ ట్రాక్‌పై ఉన్న లోపాలను పరిష్కరించే విధంగా పీఆర్‌శాఖ చర్యలు చేపట్టి త్వరితగతిన ట్రాక్‌ను డీస్ఏకు అప్పగించాలని ఆర్నెళ్ల కిందటే సాట్ అధికారులు లేఖ రాసినప్పటికీ నేటివరకు పీఆర్‌శాఖ అధికారులు స్పందించడం లేదు.

# నోరూరిస్తున్న హలీమ్, హరీస్

- వరంగల్ త్రినగరిలో జోరుగా అమ్మకాలు
- 200లకు పైగా విక్రయ కేంద్రాలు
- ఆసక్తిగా తింటున్న ప్రజలు

వడ్డెపల్లి, మార్చి 24: రంజాన్ మాసం హలీమ్, హరీస్‌లకు ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. ఉపవాస దీక్షలతో శుష్కించిన శరీరానికి బలవర్ధకమైన అల్పాహారంగా వీటిని తీసుకుంటారు. ఇఫ్తార్ సమయంలో ఉపవాసం పూర్తయ్యాక ముస్లింలు హలీమ్, హరీస్ తింటారు. వరంగల్ నగరంలోని మండిబజార్, హనుమకొండలోని న్యూ రాయపుర, అశోక హోటల్ ప్రాంతం, సుబేదారి, కలెక్టరేట్‌తోపాటు కాజీపేట రైల్వే జంక్షన్ ఏరియాల్లో వీటి విక్రయాలు రంజాన్ మాసంలో ప్రతీ రోజు సాయంత్రం జోరుగా సాగుతున్నాయి.

### తయారీ విధానం ఇలా..

ప్రధానంగా గొర్రె, మేక మాంసంతో తయారుచేసే దాన్ని హలీమ్ అంటారు. చికెన్‌తో చేసే వంటకాన్ని హరీస్ అని పిలుస్తారు. హోటళ్ల ముందు ఇటుకలతో తయారు చేసిన బట్టీలతో నిర్మించిన బట్టీలపై కట్టెలతో మంట పెడుతూ వీటిని వండుతారు. మాస్టర్లు తొలుత మాంసాన్ని శుభ్రం చేస్తారు. ఆ తర్వాత కాజు, బాదం, కిస్మిస్, పిస్తా, మునఖా, అంజీర్ వంటి దినుసులు కలిపి నీటిలో చాలా సేపు ఉడికిస్తారు. తర్వాత నానబెట్టిన గోధుమ రవ్వ , స్వచ్ఛమైన నేతిలో పాలు, పెరుగు పోసి మరో రెండు గంటల పాటు ఉడికించి తెడ్లతో బాగా కలియబెడుతారు. మెత్తగా ఉడికిన తర్వాత సాయంత్రం వేడిగా ఉన్న హలీమ్, హరీస్‌లను సిద్ధంగా పెడతారు. వీటిని గరిటెతో తీసి కప్పుల్లోకి తీసి కొత్తిమీర, పూదీన, నిమ్మకాయ ముక్క, కీర దోస, క్యారెట్‌తో పాటు కోడి గుడ్డును సైతం అలంకరించి హలీమ్, హరీస్‌తో పాటు సూప్‌ను వడ్డిస్తారు. నగర వాసులంతా వీటిని తినడానికి ఇష్టపడుతారు.

### చారిత్రక నేపథ్యం..

హలీమ్ వంటకానికి శతాబ్దాల చరిత్ర ఉంది. సౌదీ అరేబియా వంటి గల్ఫ్ దేశాల్లో ప్రథమంగా ప్రారంభమైన హలీమ్ కాలక్రమేపి విశ్వవ్యాప్తిలోకి వచ్చిం ది. తొలుత హైదరాబాద్‌లోని చార్మినార్ ప్రాంతంలో ఈ వంటకం పరిచయమైంది. ఒకప్పుడు చాలా మంది వరంగల్ నగర వాసులు హలీమ్, హరీస్ తినేందుకు హైదరాబాద్‌కు వెళ్లొచ్చేవారు. సుమారు నాలుగు దశాబ్ధాల క్రితం వరంగల్ హలీమ్, హరీస్ బట్టీలు వెలిశాయి. తొలుత హైదరాబాద్‌కు చెందిన మాస్టర్లే వరంగల్‌కు వచ్చి హలీమ్, హరీస్ వండేవారు. క్రమేపీ వరంగల్‌కు చెందిన మాస్టర్లు సైతం ఈ వంటకాల తయారీపై పట్టు సాధించారు. వరంగల్ త్రినగరికి చెందిన వారందరికీ రుచికరమైన హలీమ్, హరీస్‌ను అందిస్తున్నారు. నోరూరించే విధంగా రుచికరమైన ఈ వంటకాలను తినడానికి నగర వాసులంతా ఎంతో మక్కువ కనబరుస్తున్నారు. ముస్లింలే కాక ఇతరులు సైతం వీటిని తినడానికి ఎంతో ఇష్టపడుతున్నారు.

### దిల్‌షాద్ హోటల్‌లో తొలిసారి..

ప్రప్రథమంగా వరంగల్ నగరంలోని మండిబజార్ (దిల్‌షాద్ హోటల్)లో హలీమ్, హరీస్‌ను వండి నగర ప్రజలకు పరిచయం చేశారు. ఒకప్పుడు హనుమకొండ సుబేదారి, కాజీపేట, నయీంనగర్‌లోని ముస్లింలు మండి బజార్‌కు వచ్చి హలీమ్, హరీస్‌లను తినేవారు. ఆ తర్వాత హనుమకొండలోని కోహినూర్ హోటల్, సుబేదారిలోని మునవర్ హోటల్‌లో హలీమ్, హరీస్ వంటకాలు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం వరంగల్ త్రినగరిలో సుమారు 200 లకు పైగా హలీమ్, హరీస్ విక్రయ కేంద్రాలు వెలిశాయి. మెర్క్యూరి లైట్లతో విక్రయ కేంద్రాలను శోభాయమానంగా అలంకరించడంతో వినియోగదారులు ఇష్టంగా తినడానికి ఆసక్తి కనబరుస్తున్నారు.

#### - అమ్మకాలు బాగున్నాయి..

**- ఎంఏ లతీఫ్, సుబేదారి బడేమసీద్..**



రంజాన్ మాసం కాబట్టి ఇఫ్తార్ తర్వాత ముస్లింలు ఎక్కువగా హలీమ్, హరీస్‌ను తినడానికి రావడంతో అమ్మకాలు బాగానే ఉన్నాయి. ముస్లింలతో పాటు ఇతరులు కూడా వీటిని తినడానికి ఇష్టపడటంతో హాట్ కేకుల్లా అమ్మకాలు సాగుతున్నాయి. హలీమ్ ప్లేట్ ధర రూ. 200, హరీస్ ప్లేట్ ధర రూ. 120 పలుకుతుంది.



కొత్తూరు జెండా ప్రాంతంలో హలీమ్, హరీస్‌లను వండుతున్న మాస్టర్




హనుమకొండ కేఎల్ఎన్ రెడ్డి కాలనీ వద్ద హరీస్, హలీమ్‌లను వండుతున్న మాస్టర్లు

## హనుమంత వాహనంపై లక్ష్మీనరసింహ స్వామి



చిన్న రథంపై స్వామి వారిని పురవీధుల గుండా ఊరేగిస్తున్న భక్తులు

రేగొండ, మార్చి 24: మండలంలోని కోటంచలో లక్ష్మీనరసింహస్వామిని బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం హనుమంత వాహనంపై ఊరేగించారు. ప్రధానార్చకుడు బుచ్చమాచార్యులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. అనంతరం దోపోత్సవం నిర్వహిచారు. స్వామి వారిని అలంకరించి చిన్న రథంపై మాడ వీధులలో ఊరేగించారు. భక్తుల గోవిందనామ స్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. కార్యక్రమంలో ఈవో శ్రీనివాస్, జాతర కమిటీ చైర్మన్ ముల్కనూరి భిక్షపతి, కమిటీ సభ్యులు మల్లెబోయిన శ్రీధర్, మూల ఓంకార్, డోబిలి వెంకటేశ్వరరావు, కనుకుంట్ల జోగేందర్, పేరాల తిరుపతి, పొలుసాని శ్రీనివాసరావు, లింగంపల్లి తిరుపతిరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాళేశ్వరాలయానికి వస్తువుల వితరణ




ఆలయానికి ఎల్ఈడీ లైట్లు, ఫ్యాన్లు అందజేస్తున్న ఎన్టీపీసీ అధికారులు

మహదేవపూర్, మార్చి 24: మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయానికి రామగుండం ఎన్టీపీసీ సీఎస్ఆర్ ఫండ్ ద్వారా పలు వస్తువులను అందజేశారు. ఎన్టీపీసీ ఈడీ కేదార్ రంజన్ పాండు ఆదివారం కాళేశ్వరం వచ్చి సంబంధిత వస్తువలను ఆలయ అధికారులకు అప్పగించారు. 50 ఎల్ఈడీ ఫ్లడ్ లైట్లు, 50 విద్యుత్ ఆదా చేసే ఫ్యాన్లు, 50 డస్ట్‌బిన్‌లను ఆలయ సూపరింటెండెంట్‌కు అందజేశారు. వీటి విలువ రూ.4లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వేదపండితులు ఎన్టీపీసీ అధికారులకు పార్వతి ఆలయంలో స్వామి వారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఎన్టీపీసీ అధికారులు డీజీఎం ప్రశాంత్, ఆదేశ్ పాండే, రవి సభావత్, వేముగంటి యుగందర్, ఆరెల్లి సత్యనారాయణగౌడ్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో పాత్రికేయుడి మృతి

మొగుళ్లపల్లి, మార్చి 24 : మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు తంగళ్లపల్లి రాజు(47) అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. రాజు గతంలో పలు దినపత్రికల్లో పాత్రికేయుడిగా సేవలందించారు. ఆయనకు భార్య మహిత, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన భౌతికకాయాన్ని రైతు రుణవిమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్‌రావు సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట చిట్యాల మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్, సర్పంచ్‌ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నర్సింగరావు, మాజీ సర్పంచ్‌లు ధర్మారావు, అరవింద్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, రాములు, చంద్రమౌళి, నాయకులు పున్నంచందర్‌రావు, రాజు, రమేష్ రఫీ తదితరులు ఉన్నారు.


**WANTED**

★ హాస్పిటల్‌లో పని చేయుటకు రిసెప్షనిస్ట్ మరియు సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. టీబీస్ లైఫ్ హాస్పిటల్, రాజాజీ కాలని, హన్మకొండ. Timings : 9am to 8pm Cont : 9989510003

AJW-168005

**WANTED**

★ HNK, బిగ్గీ ఎంటర్‌ప్రైజెస్ వెయ్యి స్తంభాల గుడి ప్రక్కన Air Coolers & ఫర్నీచర్ షాపులో పని చేయటానికి సేల్స్ గర్ల్స్ & బాయ్స్, సూపర్‌వైజర్, హెల్పర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర: 9347881523, 0870-2454889

AJW-159732

**TO-LET**

★ గోపాల్‌పూర్ రోడ్, మాధవనగర్ కాలని, రోడ్ నెం.3 Ground Floor లో 2 BHK + Dining with Cubboords తో గలది కిరాయికి ఇవ్వబడును. సం.ప్ర.: 9866514555, 9110372552

AJW-168006

**శ్రీశైలి బ్యూటీపార్లర్**

★ హన్మకొండలోని శ్రీశైలి బ్యూటీపార్లర్‌లో ST మహిళలు & అన్ని వర్గాల మహిళలకు ఉచిత బ్యూటీషియన్ శిక్షణ ఇవ్వబడును. మొదటి 60 మంది మాత్రమే. సంప్ర: 9989060668

AJW-159733

**EDUCATION**

★ తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా 10th, ఇంటర్ మహాత్మాగాంధీ యూనివర్సిటీ ద్వారా డిగ్రీ, పీజీ ఏప్రిల్, అక్టోబర్ పరీక్షల్లో 100% పాస్ గ్యారెంటీ ఫైన్‌తో అడ్మిషన్లు కలవు. సెల్:8019383310

AJH-002296

**పద్మశాలి మ్యారేజ్ బ్యూరో**

★ దేశ విదేశీ సంబంధాలు డాక్టర్లు, ఇంజనీర్లు, ప్రభుత్వ ప్రైవేటు మొదటి/రెండవ సంబంధాలకు సంప్రదించండి L.N. స్వామి, A1 మటన్ షాపు పైన కుమార్‌పల్లి, హన్మకొండ. సెల్ : 9849446791

AJW-177828

**అంజనా వాటర్ ప్రూఫింగ్**

★ స్లాబ్, టెర్రస్, సైడ్ గోడ, బాత్ రూమ్, వాటర్ ట్యాంక్, లీకేజీలను అధునిక కెమికల్స్ టెక్నాలజీ ద్వారా అనుభవం గల టెక్నీషియన్స్‌తో 100% గ్యారెంటీతో అరికట్టబడును. ఫోన్: 9391324850

AJH-1406

**ప్రకటనల కొరకు సంప్రదించండి**

హన్మకొండ
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

**HOUSE FOR SALE**

★ ఉర్సు గుట్ట నుండి కాజీపేట్ వెళ్ళు 150 ఫీట్ల రోడ్ ప్రక్కన భట్టుపల్లి SR Prime School కు ఎదురుగా గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK Independent Houses అమ్మకానికి కలవు. సంప్ర: 7660008666, 8309035091

AJW-27487

**FLATS FOR SALE**

★ KUDA కాలనీ 100 ఫీట్ల రోడ్‌కి SPR School కు దగ్గరలో Stilt Plus 5 ఫ్లోర్స్ అపార్ట్‌మెంట్‌లో గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 BHK Luxury Flats అమ్మకానికి కలవు. సంప్ర: 7660008666, 8309035091

AJW-27483

**HOUSE FOR SALE**

★ ములుగు రోడ్ కాకతీయ కెనాల్ కర్నర్ ములుగణపతి టెంపెల్‌కి దగ్గరలో G+1 తో గల గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న Independent House అమ్మకానికి కలదు. సెల్ : 7660008666, 8309035091

AJW-27485

**PLOTS FOR SALE**

★ GWMC & KUDA అప్రూవ్డ్ లేఅవుట్ చింతగట్టు హన్మకొండలో అన్ని అభివృద్ధి పనులతో అమ్మబడును. కేవలం 15,000/-లకు గజం మాత్రమే. సంప్ర: 9849992488

AJW-5861

**PLOTS FOR SALE**

★ KUDA Layout Plots for Sale Ready to House Construction at Near KITS College, Erragattu Gutta, Ambala Road, Contact : Srikanth : 7013397258, 8328168015

AJW-159730

**PLOTS FOR SALE**

★ KUDA Layout Plots for Sale Ready to House Construction at Near Gorrekunta, Potharajupally, Warangal. Contact : Srikanth : 7013397258, 8328168015

AJW-159731

**PLOTS FOR SALE**

★ ఆరేపల్లి NSR మరియు ప్రతిమ హాస్పిటల్‌కు 50 మీటర్ల దూరంలో 150 గ: నుండి 1000 గజాల వరకు ప్లాట్లు మరియు ఎకరాలలో గల కమర్షియల్ భూమి అమ్మబడును. సంప్ర: 92481141001

AJW-3828

**HOUSE FOR SALE**

★ వరంగల్ హంటర్ రోడ్, సంతోషిమాత గుడి లైన్‌లో 240 గజాలలో G+1 ఇల్లు అమ్మకానికి కలదు. ధర : 1.30 కోట్లు. నో బ్రోకర్స్. సంప్ర: 8106071999

AJW-14206

**PLOT FOR SALE**

★ మడికొండ గ్రామంలో 244 గజముల ప్లాటు కేవలం రూ. 18 లక్షలకు అర్జెంటుగా అమ్మకానికి కలదు. సెల్ : 8793995654

AJH-002153

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లైయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లైయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవీటీ


# రోడ్డు ప్రమాదాల్లో 8 మందికి గాయాలు

- మూడు బైక్‌లు ఢీకొన్న ఘటనలో ఐదుగురికి..
- కాలినడకన వెళ్తుండగా బైక్ ఢీకొని ముగ్గురికి..
- ఒకరి మృతి.. మరొకరి పరిస్థితి విషమం



తీవ్రంగా గాయపడ్డ కనుకుంట్ల సమ్మయ్య, సురేష్

కాటారం, మార్చి 24: మండలంలోని ధన్వాడ, మల్లారం సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిలో ఆస్పత్రిలో ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు, ప్రత్యక్ష సాక్ష్యులు తెలిపిన వివరాల ప్రకారం... దామెరకుంట మాజీ సర్పంచ్ కనుకుంట్ల సమ్మయ్య బైక్‌పై గుండ్రాత్‌పల్లికి వెళ్లి ఇంటికి తిరి గొస్తున్నాడు. గుండ్రాత్‌పల్లికి చెందిన గజ్జెల సమ్మయ్య బైక్‌పై భార్య రజిత, సోదరుడి కుమారుడు నిహాల్‌ను తీసుకుని దామెరకుంట నుంచి ఇంటికి వస్తున్నారు. మల్లారం-గంగపురి మధ్య బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో నలుగురు రోడ్డుపై ఎగిరి పడ్డారు. ఇంతలో దామెరకుంట నుంచి గుండ్రాత్‌పల్లికి బైక్‌పై వెళ్తున్న పున్నం సురేష్ కిందపడ్డ బైక్‌లను ఢీకొని రోడ్డుపై ఎగిరిపడ్డాడు. దీంతో మూడు బైక్‌లు ఢీకొని ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించగా కనుకుంట్ల సమ్మయ్య, పున్నం సురేష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో పరిస్థితి విషమంగా ఉందని వైద్య సిబ్బంది తెలిపారు. ఇందులో కనుకుంట్ల సమ్మయ్య చికిత్స పొందుతూ మృతి చెందాడు.

మరో సంఘటనలో ధన్వాడ స్టేజీ వద్ద రోడ్డు పక్కన నడుచుకుంటూ వెళ్తున్న ధన్వాడకు చెందిన చీటూరి నీరజ, ఆమె తల్లి కాళేశ్వరానికి చెందిన కోండ్ర లక్ష్మిలను ఓ బైక్ ఢీకొనడంతో లక్ష్మికి తీవ్రంగా, నీరజకు స్వల్ప గాయాలయ్యాయి. బైక్‌ను నడుపుతున్న వ్యక్తికి సైతం గాయాలయ్యాయి. ప్రమాద సంఘటన స్థలాలను ఎస్సై మ్యాక అభినయ్ సందర్శించి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు.

## గీత కార్మికుడికి గాయాలు

టేకుమట్ల, మార్చి 24: మండల కేంద్రానికి చెందిన గీత కార్మికుడు ఏరుకొండ రామస్వామి ఆదివారం తాటిచెట్టు పైనుంచి జారి పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే... రోజువారి దినచర్యలో భాగంగా రామస్వామి కల్లు తీయడానికి వెళ్లి తాటిచెట్టు ఎక్కుతుండగా జారి కిందపడ్డాడు. గమనించిన తోటి గీత కార్మికులు ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి కాలు విరిగినట్లు చెప్పారన్నారు. మెరుగైన చికిత్స కోసం రామస్వామిని హనుమకొండలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించినట్లు కుటుంబీకులు తెలిపారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

చిట్యాల, మార్చి 24 : ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఆదివారం పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్సై శ్రావణ్‌కుమార్ తెలిపారు. నైన్‌పాక శివారులో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నామన్నారు. మండలంలోని అందుకుతండా గ్రామానికి చెందిన ట్రాక్టర్ల యాజమానులు భూక్య సమ్మాలాల్, హట్కర్ రాజేష్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## బస్టాండ్‌లో వృద్ధురాలి మృతి



మృతి చెందిన లక్ష్మీనర్సమ్మ

ఏటూరునాగారం, మార్చి 24 : ఏటూరునాగారం మండలకేంద్రంలోని బస్టాండ్‌లో ఆదివారం అనుమానాస్పద స్థితిలో ఓ వృద్ధురాలు మృతి చెందింది. బాధితులు తెలిపిన ప్రకారం... కన్నాయిగూడెం మండలం సింగారం గ్రామానికి చెందిన పోశెట్టి లక్ష్మీనర్సమ్మ(60) అనే వృద్ధురాలు పని నిమిత్తం ఏటూరునాగారంకు వచ్చింది. పని ముగిశాక మధ్యాహ్నం ఒంటి గంటకు స్వగ్రామానికి వెళ్లేందుకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకుంది. ఈ క్రమంలో ఒక్కసారిగా బస్టాండ్‌లోనే కుప్పకూలింది. స్థానికులు గమనించి వెంటనే ఆస్పత్రికి తరలించేలోపే లక్ష్మీనర్సమ్మ అక్కడికక్కడే మృతి చెందింది. కాగా, లక్ష్మీనర్సమ్మ వడదెబ్బ బారిన పడిందా.. లేక అనుమానాస్పద స్థితిలో మృతి చెందిందా.. అన్న కారణాలు తెలియాల్సి ఉంది.



తునికి చెట్ల కొమ్మలు నరుకుతున్న కూలీలు

## తునికాకు ప్రూనింగ్ పనులు ప్రారంభం

కాటారం, మార్చి 24 : మండలంలోని వీరాపూర్, చింతకాని, మద్రిపల్లి, ప్రతాపగిరి గ్రామాల పరిసర అటవీ ప్రాంతాల్లో ఆదివారం తునికాకు ప్రూనింగ్(తునికి చెట్ల కొమ్మలు నరికే కార్యక్రమం) పనులు ప్రారంభమయ్యాయి. తునికాకు సేకరణ సీజన్‌కు ముందు ఆకు నాణ్యతగా, ఏపుగా పెరగడానికి తునికి చెట్లు, పొదలను కొట్టే కార్యక్రమం ప్రతీ ఏటా చేపడుతారు. ఇటీవల తునికాకు యూనిట్ల టెండర్లలో భాగంగా మండలంలో వీరాపూర్, ప్రతాపగిరి, కాటారం, చింతకాని యూనిట్లు అమ్ముడు పోవడంతో వాటిని దక్కించుకున్న కాంట్రాక్టర్లు కూలీలతో ప్రూనింగ్ కార్యక్రమం చేపట్టారు. పలువురు కూలీలు ఈ ప్రూనింగ్ పనుల్లో పాల్గొన్నారు.

## క్వార్టర్స్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

- ములుగు డీఎఫ్‌వో కిషన్ జాదవ్

ఏటూరునాగారం, మార్చి 24 : బీట్ అధికారి క్వార్టర్స్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని డీఎఫ్‌వో కిషన్ జాదవ్ అన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న బీట్ అధికారి కార్యాలయం, క్వార్టర్స్ పనులను స్థానిక అటవీశాఖ అధికారులతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా డీఎఫ్‌వో మాట్లాడుతూ క్వార్టర్స్ పనులను నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు పనులను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. డీఆర్‌వో నరేందర్, బీట్ అధికారి దయానంద్, సిబ్బంది ఉన్నారు.

## ఇసుక అక్రమంగా రవాణా చేస్తే చర్యలు

- డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి



వాహనాల యజమానులతో మాట్లాడుతున్న డీఎస్పీ రాంమోహన్‌రెడ్డి

కాటారం, మార్చి 24 : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక లోడింగ్, రవాణా, నిల్వ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ గడ్డం రాంమోహన్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం కాటారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో సబ్‌డివిజన్ పరిధిలోని లారీలు, జేసీబీలు, ట్రాక్టర్ల యజమానులతో డీఎస్పీ మాట్లాడారు. ప్రభుత్వం అనుమతించిన విధంగా కాకుండా అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే యజమాని, డ్రైవర్‌పై కేసు నమోదు చేయడమే కాకుండా వాహనాలు సీజ్ చేస్తామని తెలిపారు. కమర్షియల్‌గా ఇసుక నిల్వలు చేస్తే సదరు భూమి యజమానిపై సైతం చట్ట ప్రకారం కేసు పెట్టడం జరుగుతుందన్నారు. అక్రమంగా ఇసుకను పదేపదే రవాణా, లోడింగ్ చేసే వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తామని అన్నారు. ప్రజలు సైతం ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఇసుకను సద్వినియోగం చేసుకోవాలని, వాణిజ్య అవసరాలకు తరలిస్తే చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కాటారం, మహదేవపూర్ సీఐలు నాగార్జునరావు, రాజేశ్వర్‌రావు, కాటారం, మహదేవపూర్, కొయ్యూరు ఎస్సైలు మ్యాక అభినవ్, ప్రసాద్, నరేష్ పాల్గొన్నారు.

## గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

గోవిందరావుపేట, మార్చి 24 : నిషేధిత గుడుంబా విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పస్రా ఎస్సై కమలాకర్ తెలిపారు. మండలంలోని రాంనగర్‌లో ఆదివారం సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గ్రామానికి చెందిన భూక్య అమర్‌సింగ్ గుడుంబా విక్రయిస్తూ పట్టుబడ్డాడని తెలిపారు. దీంతో అతని వద్ద ఉన్న 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

## సీతక్కపై దుష్ప్రచారం మానుకోవాలి

ములుగు కలెక్టరేట్, మార్చి 24: ఆదివాసీ మహిళ అయిన సీతక్క మంత్రిగా ఎదగడాన్ని జీర్ణించుకోలేని కొందరు ప్రతిపక్ష నాయకులు సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేస్తున్నారని, వెంటనే పద్ధతి మార్చుకోవాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అవినీతికి పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని అన్నారు. సామాజిక సేవాదృక్పథం కలిగినందుకే తస్లీమాను సీతక్క ఆదరించారని తెలిపారు. కానీ, ఏసీబీ దాడులకు మంత్రితో ముడిపెట్టడం సబబుకాదని అన్నారు.

## అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమించాలి

- రక్తదాన శిబిరంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు



శిబిరంలో రక్తదానం చేస్తున్న యువకుడు

వాజేడు, మార్చి 24 : యువత అసమానతలు లేని సమాజం కోసం ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మాజీ కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, భారత ప్రజాతంత్ర యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు బొచ్చు సంజీవ అన్నారు. విప్లవ వీరులు భగత్‌సింగ్, రాజ్‌గురు సుఖ్‌దేవ్‌ల 93వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం వాజేడు మండల కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ విముక్తి కోసం 23 ఏళ్లకే ప్రాణాలర్పించిన భగత్‌సింగ్, రాజ్‌గురు సుఖ్‌దేవ్‌ల పోరాట స్ఫూర్తి ఎంతో గొప్పదని అన్నారు. నేడు సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, అవినీతి, మతోన్మాదానికి వ్యతిరేకంగా విద్యార్థులు, యువత ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. కాగా, రక్తదాన శిబిరంలో పలువురు యువకులు పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి పూనెం కృష్ణబాబు, ఎస్ఎఫ్ఐ నాయకులు కొప్పుల రఘుపతి, బచ్చల కృష్ణబాబు, గుగ్గిళ్ల దేవయ్య, కురుసం ప్రవీణ్, సంతోష్, ఆదినారాయణ, అనంత్ తదితరులు పాల్గొన్నారు.

# మూన్నాళ్ల ముచ్చటేనా..!

- హడావిడిగా సీసీరోడ్ల నిర్మాణం
- నెలల వ్యవధిలోనే బీటలు



గారెపల్లిలో నిట్టనిలువుగా పగిలిన సీసీ రోడ్డు

కాటారం, మార్చి 24 : పది కాలాల పాటు మన్నికగా ఉండాల్సిన సీసీరోడ్లు నెలలు గడవక ముందే నిట్టనిలువుగా పగిలిపోతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు. లక్షలాది రూపాయల నిధులతో నిర్మించిన రోడ్లు చాలాకాలం పాటు మన్నికగా ఉండాల్సి ఉండగా బీటలు వారుతుండటంతో రోడ్ల పరిస్థితి మూన్నాళ్ల ముచ్చటేనా..!? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మండలంలోని పలు జీపీల పరిధిలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనూ ఈజీఎస్, డీఎంఎఫ్‌టీ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టారు. మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో వేసిన రోడ్లు బీటలు వారగా, ప్రస్తుతం వేస్తున్న రోడ్లు సైతం పగుళ్లు తేలుతుండటంపై విమర్శలు తలెత్తుతున్నాయి. పలు గ్రామాల్లో వేస్తున్న సీసీ రోడ్లకు బేస్ సరిగా లేకపోవడంతో, హడావిడిగా నిబంధనల మేరకు క్యూరింగ్ చేయకపోవడంతో రోడ్లు పగుళ్లు తేలుతున్నాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. మరోవైపు ఆర్థిక సంవత్సరం ముగింపు ఉండటంతో రోడ్ల నిర్మాణం శరవేగంగా సాగిస్తూ నాణ్యతకు తిలోదకాలిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్లు వేసే ముందే అడుగు భాగంలో బేస్ సరిగా ఉండేలా చర్యలు తీసుకుంటే పగలకుండా ఉంటాయని, అధికారులు రోడ్లువేసే సమయంలో పర్యవేక్షణ చేయాలని పలువురు కోరుతున్నారు. అధికారులు స్పందించి రోడ్లను నాణ్యతతోవేసేలా చర్యలు తీసుకుని ప్రజాధనం వృథా కాకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# 'అరూరి'కే ఖరారు

(5వ పేజీ తరువాయి)

వ్యక్తం చేశారు. అయితే అరూరి బీజేపీలోకి వెళ్లకుండా బీఆర్ఎస్ తీవ్ర ప్రయత్నాలు చేసింది. ఒకదశలో బీఆర్ఎస్‌కు రాజీనామా చేసేందుకు రమేష్ ప్రెస్‌మీట్ పెడితే... అదే రోజు బీఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి దయాకర్‌రావు, బస్వరాజు సారయ్య, నాగుర్ల వెంకన్న తదితరులు రమేష్‌ను బలవంతంగా హైదరాబాద్‌కు తీసుకెళ్లి కేసీఆర్‌తో సమావేశం నిర్వహించారు. వరంగల్ ఎంపీ టికెట్ రమేష్‌కు ఇచ్చేందుకు కేసీఆర్ అంగీకరించినప్పటికీ పోటీకి అరూరి సుముఖత వ్యక్తం చేయలేదు. దీంతో వెంటనే కడియం కావ్య పేరును అధిష్ఠానం ప్రకటించింది. దీంతో పార్టీ మారటంపై అరూరి కొంత తర్జనభర్జనల తరువాత బీజేపీలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి సమక్షంలో ఈనెల 17న కాషాయ కండువా కప్పుకున్నారు. అనంతరం జిల్లాలో బీజేపీ ముఖ్యులను కలుస్తూ తనకు మద్దతు ఇవ్వాలని కోరుతూ వచ్చారు. అనుకున్నట్లుగానే ఆదివారం ఐదో జాబితాలో ఆరూరి రమేష్ పేరును అధిష్ఠానం ఖరారు చేయటంతో బీజేపీలో సంబరాలు వ్యక్తం అవుతున్నాయి.

### రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా...

కాంట్రాక్టర్‌గా ఉన్న ఆరూరి రమేష్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. 2014లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. రెండోసారి 2018లో కూడా భారీ మెజారిటీతో వర్ధన్నపేట నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇదే సమయంలో వరంగల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడిగా అరూరి రమేష్‌ను పార్టీ అధిష్ఠానం నియమించింది. అయితే 2023 ఎన్నికల్లో అరూరి రమేష్ ఓటమిపాలయ్యారు. ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి వరంగల్ టికెట్ ఆశించిన అరూరికి అధిష్ఠానం నిరాశ మిగిలింది. దీనికి తోడు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి.. తన కుమార్తెకు టికెట్ ఇప్పించుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని అరూరి గమనించారు. ఈ క్రమంలో బీజేపీ నుంచి ఆఫర్ రాగానే పార్టీ మారారు. బీజేపీ అభ్యర్థిగా వరంగల్ లోక్‌సభ స్థానం నుంచి పోటీకి దిగుతున్నారు.

# అంతర్‌రాష్ట్ర వంతెన వద్ద వాహన తనిఖీలు



కాళేశ్వరంలో డ్రైవర్లతో మాట్లాడుతున్న పోలీసులు

మహదేవపూర్, మార్చి 24 : మండలంలోని కాళేశ్వరం అంతర్రాష్ట్ర వంతెన వద్ద ఆదివారం పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఎన్‌కౌంటర్‌కు నిరసనగా మావోయిస్టులు ఆదివారం బంద్‌కు పిలుపు నివ్వడంతో పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. మహారాష్ట్ర నుంచి వస్తున్న, తెలంగాణ నుంచి వెళ్తున్న ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ నిర్వహించారు. డ్రైవర్లతో మాట్లాడారు. అనుమానాస్పద వ్యక్తులు రోడ్లపై కనిపిస్తే సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లో తెలపాలని వివరించారు. సరైన పత్రాలు లేని పలు వాహనాలకు జరిమానాలు విధించారు.

- ములుగు కలెక్టరేట్ : మావోయిస్టుల బంద్ నేపథ్యంలో ములుగు రెండో ఎస్సై రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ఆదివారం వాహనాల తనిఖీ చేపట్టారు. జాతీయ రహదారిలోని జాకారం వద్ద వచ్చిపోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానితులను ప్రశ్నించి వదిలేశారు. ఇదే క్రమంలో ఎస్సై వెంకటేశ్వర్ ములుగు మండలంలోని అంకన్నగూడెం, సర్వాపూర్ గ్రామాల్లో పర్యటించారు. కరెంటు ఉచ్చులు ప్రమాదాలకు కారణమవుతున్నాయని, ఎవరైనా అటవీ జంతువుల వేట కోసం ఉచ్చులు బిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరో ఎస్సై లక్ష్మారెడ్డి ములుగు మండలంలోని రామచంద్రాపురం పరిసర గ్రామాల ప్రజలతో సమావేశం నిర్వహించి కరెంటు ఉచ్చులపై అవగాహన కల్పించారు.

## భగత్‌సింగ్ ఆశయ సాధనకు ఉద్యమిద్దాం



సభలో మాట్లాడుతున్న సాంబశివ

గోవిందరావుపేట, మార్చి 24: విప్లవ వీరుడు భగత్‌సింగ్ ఆశయ సాధనే లక్ష్యంగా ఉద్యమిద్దామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బీరెడ్డి సాంబశివ అన్నారు. మండలంలోని పస్రా సుందరయ్యనగర్‌లో ఆదివారం భగత్‌సింగ్ 93వ వర్ధంతి సభ జరగగా ఆయన పాల్గొని మాట్లాడారు. భగత్‌సింగ్ దేశ స్వాతంత్ర్యం కోసం 23ఏళ్ల వయసులో తన ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. కాంగ్రెస్, బీజేపీ హామీలతో ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పరిపాలన చేయలేక ఉక్కిరిబిక్కిరి అవుతుందని, ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక పోతుందని అన్నారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలతో, రామనామ జపంతో మళ్లీ అధికారంలోకి రావాలని మత రాజకీయాలను రెచ్చగొడుతుందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని, యువత ప్రజా హక్కుల కోసం పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి, నాయకులు పొదిళ్ల చిట్టిబాబు, గుండు రామస్వామి, రమేష్, మురళి, రాజేష్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## నాంచారమ్మ జాతరను విజయవంతం చేయాలి

వెంకటాపూర్(రామప్ప), మార్చి 24 : మండలంలోని రామాంజాపూర్ గ్రామంలో గల ఎరుకల నాంచారమ్మ జాతర మే 23వ తేదీన జరుగనుందని, ఎరుకల కులస్థులు తరలివచ్చి విజయవంతం చేయాలని జాతర చైర్మన్ లోకిని రాజు కోరారు. ఆదివారం నాంచారమ్మ ఆలయం వద్ద ఎరుకల సంఘం ఆధ్వర్యంలో జాతర ఏర్పాట్లపై సమావేశం జరగగా ఆయన పాల్గొని మాట్లాడారు. దేవుళ్లకే ఎరుక చెప్పిన నాంచారమ్మ తల్లి జాతరను ప్రతి సంవత్సరం మే నెలలో వచ్చే వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజున వైభవంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నాంచారమ్మ ఆలయ పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేతిరి భిక్షపతి, పల్లకొండ భాస్కర్, నాయకులు పాలకుర్తి సురేష్, దేవర్ల సతీష్, గణేష్, కేతిరి అశోక్, కోనేటి రాజు, మానుపాటి రమేష్, దాసరి గంగయ్య, ప్రమీల, కూరాకుల సరోజన, లోకిని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు

చిట్యాల, మార్చి 24: మండలంలోని జడల్‌పేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2001-02 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు, పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు ఆదివారం పాఠశాలలో కలుసుకున్నారు. 22 సంవత్సరాల తర్వాత ఒకరినొకరు చూసుకుని ఆత్మీయంగా పలకరించుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. గురువులు శ్రీరాముల బుచ్చయ్య, సమ్మిరెడ్డి, సంధ్యా రాణి, కామిడి సతీష్‌రెడ్డి, పద్మ, నర్సయ్య గంజి రవీందర్, నర్సింహస్వామిలను సత్కరించారు.

## బీజేపీ వైపు ప్రజల చూపు

మంగపేట, మార్చి 24 : దేశాభివృద్ధి మరింత జరగాలని ప్రజలు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పాలనను కాంక్షిస్తూ బీజేపీ వైపు చూస్తున్నారని మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఎమ్డీ.యాకూబ్‌పాషా అన్నారు. మంగపేటలో ఆదివారం బీజేపీ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ నరేంద్ర మోదీ పాలనను చూసి ప్రపంచ దేశాలు ప్రశంసిస్తున్నాయని తెలిపారు. ఆర్టికల్ 370, త్రిపుల్ తలాక్ లాంటి సాహసోపేతమైన నిర్ణయాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కేంద్రంలో నరేంద్రమోదీ నాయకత్వాన్ని బలపర్చి రాష్ట్రంలో అన్ని ఎంపీ సీట్లను గెలిపించాలని పాషా పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు పల్నాటి సతీష్, ఉపాధ్యక్షుడు నిడుదవోలు శ్రీనివాస్, అనుబంధ సంఘాల జిల్లా నాయకులు లింగంపల్లి శ్రీనివాసరావు, రామిడి సురేష్, ఎర్రంకారి వీరన్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.